

కూకట్‌పల్లి చిత్తారమ్మ ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ



వివేకానందనగర్ డివిజన్ సుమిత్రానగర్‌లోని కనకదుర్గమ్మ ఆలయ బోనాల వేడుకల్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, ఆయన కుటుంబ సభ్యులు



మూసాపేటలోని చిత్తారమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ ముత్తు తదితరులు




తులసినగర్‌లో బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణారావు, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గౌసుద్దీన్



పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ తదితరులు



నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు



అమ్మకు బోనం.. జనసందోహం

- బోనం సమర్పించి మొక్కులు చెల్లించిన భక్తులు
- నియోజకవర్గంలో కిటకిటలాడిన ఆలయాలు
- ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు

బోనాల పండుగను ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారి దేవాలయాల్లో భక్తులు మొక్కులు చెల్లించారు. ఉదయం నుంచే డప్పు చప్పుళ్ల మధ్య భక్తి శ్రద్ధలతో అమ్మవారి దేవాలయాల్లో బోనాలు సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, ఆలయ కమిటీ చైర్మన్లు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీలు సౌకర్యాలు కల్పించాయి. భక్తులతో అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. భక్త జన సందోహం ఉన్న ఆలయాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కూకట్‌పల్లి చిత్తారమ్మ ఆలయం, మూసాపేటలోని చిత్తారమ్మ ఆలయ బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కుటుంబ సమేతంగా వివేకానందనగర్ డివిజన్‌లోని సుమిత్రానగర్‌లో ఉన్న కనకదుర్గ అమ్మవారి పూజలో పాల్గొన్నారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం



మూసాపేటలోని చిత్తారమ్మ ఆలయం వద్ద పెద్ద ఎత్తున బోనాలతో తరలి వచ్చిన భక్తులు



ఆల్విన్‌కాలనీ ఎర్రపోచమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న కాంగ్రెస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్‌గౌడ్, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తదితరులు



వెంకటేశ్వరనగర్‌లో పూజలు చేస్తున్న వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి



నల్లపోచమ్మఆలయం పూజలో శ్రీ సాయి విక్రంరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ మాణిక్ రెడ్డి



మూసాపేటలోని చిత్తారమ్మను దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్



బోనాల వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తదితరులు



చిత్తారమ్మ ఆలయం వద్ద ప్రసాదం పంపిణీ చేస్తున్న బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీష బాబూరావు



ఆస్‌బెస్టాస్ కాలనీలో అమ్మవారి ఆలయం వద్ద కాలనీ సంక్షేమ సంఘం, ఆలయ కమిటీ సభ్యులు



ఆస్‌బెస్టాస్‌లో నిర్వహించిన తొట్టెల పండుగలో పాల్గొన్న భక్తులు



అల్లాపూర్ డివిజన్ తులసినగర్‌లో ..



ధరణినగర్‌లో బోనాల వేడుకల్లో పాల్గొన్న కాలనీ భక్తులు



బోనాలతో కూకట్‌పల్లిలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు



మూసాపేటలోని చిత్తారమ్మ ఆలయం వద్ద సామూహిక బోనాలతో భక్తులు





పోతరాజుల వేషధారణలో విద్యార్థులు

సమస్యల్లో సర్కారు కాలేజీ..!

- రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతులు కరువు
- పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య
- ప్రస్తుత విద్యా సంవత్సరంలో 430 మంది చేరిక
- సరిపడని తరగతి గదులు, ల్యాబ్‌లు
- విద్యార్థులు, అధ్యాపకుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్ మధురానగర్‌లోని రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యల్లో కొట్టుమిట్టాడుతోంది. కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు, అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏటా కళాశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నా.. అందుకనుగుణంగా తరగతి గదులు, ల్యాబ్‌ల సంఖ్య పెంచకపోవడంతో ఉన్న వాటితోనే సర్దుకుపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయమై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందించినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని వారు కోరుతున్నారు.

- 2024–25 విద్యా సంవత్సరంలో 430 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారు.
- గతేడాది చేరిన 450 మంది సెకండియర్‌కు ప్రమోట్ కాగా ప్రస్తుతం ఫస్టియర్, సెకండియర్ విద్యార్థుల సంఖ్య 880 చేరింది.
- కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ ఆంగ్ల, తెలుగు మీడియం, ఒకేషనల్ కోర్సుల్లో ఏటా విద్యార్థులు చేరుతున్నారు.
- 50 మందితో ప్రారంభమైన కాలేజీలో ప్రస్తుతం 880 మంది విద్యార్థులు ఉండడంతో విద్యా కమిటీ సంతోషం వ్యక్తం చేస్తోంది.

మరో 2 తరగతి గదులు..



రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల

4 ల్యాబ్‌లు అవసరం..

- మధురానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం 8 తరగతి గదులు ఉన్నాయి.
- ఇంకనూ అదనంగా రెండు తరగతి గదులు, నాలుగు ల్యాబ్ భవనాల నిర్మిస్తే విద్యార్థులకు మేలు చేకూరే అవకాశం ఉంది.
- ప్రతి కోర్సులో 100 మంది విద్యార్థులకు అవకాశం కల్పించడంతో తరగతి గదుల కొరత, వారికి కల్పించాల్సిన సౌకర్యాలు సమస్యగా మారింది.
- అంతేకాకుండా కళాశాల చుట్టూ ఉన్న ప్రహరీ ఎత్తును పెంచాల్సిన అవసరం ఉంది.
- కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు చేరువలోని రాయదుర్గం విద్యా కమిటీ చొరవపై ఐటీ సంస్థలు, కొమిరిశెట్టి, స్నేహ ఫౌండేషన్, ఎస్ఆర్ఐ సహకారంతో పలు సౌకర్యాలు కల్పించారు.

కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని విన్నపం..

- మధురానగర్‌లోని రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని రాయదుర్గం విద్యా కమిటీ బృందం కోరింది.
- ఈ విషయమై 2 రోజుల క్రితం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీని బృందం కలిసి విన్నవించింది.
- రాయదుర్గం జూనియర్ కళాశాలలో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీనిచ్చారని సభ్యులు తెలిపారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

గచ్చిబౌలి: నిత్యం వ్యాయామం చేస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని మిస్ గ్లోబ్ ఇండియా–2023, రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్ ఐశ్వర్య పాతపాటి అన్నారు. ఆదివారం గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రిలో వరల్డ్ హెపటైటీస్ డేను పురస్కరించుకుని హెపటైటీస్, ఫిట్‌నెస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవన శైలిలో చిన్న మార్పులు చేసినా మంచి మార్పును చూడవచ్చన్నారు. కేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సునీత అగర్వాల్ మాట్లాడుతూ హెపటైటీస్ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఏటా వేలాది మంది మరణిస్తున్నారన్నారు. కాలేయ ఆరోగ్యాన్ని తెలుసుకోవడానికి కేర్ హాస్పిటల్ స్క్రీనింగ్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ ఆశా సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ఐదు రకాల



సదస్సులో పాల్గొన్న మిస్ గ్లోబ్ ఇండియా ఐశ్వర్య పాతపాటి

వైరస్‌ల వల్ల హెపటైటీస్ సోకుతుందన్నారు. వ్యాక్సిన్‌ల ద్వారా హెపటైటీస్ బీ,డీ నయమవుతందని, హెపటైటీస్ సీ మందుల ద్వారా నయమవుతుందన్నారు. కలుషిత నీరు, ఆహారం ద్వారాహెపటైటీస్ సోకే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జి.స్వాతి, వివిధ కంపెనీల ఉద్యోగులు పాల్గొన్నారు.

మురుగు సమస్యను పరిష్కరించండి

మియాపూర్: చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్ కాలనీలో పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఒకవైపు రోడ్లపై మురుగు, మరోవైపు చెత్త చెదారంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజుల తరబడి చెత్తను తరలించక పోవడంతో చెత్త పేరుకుపోయి వర్షాలు పడి దుర్వాసన వెదజల్లుతోంది. అదేవిధంగా విద్యుత్ తీగల కోసం నరికిన కొమ్మలను ఎక్కడపడితే అక్కడ వేసి వదిలేశారు. రోడ్డుపై మురుగు నీరు నిలిచి పోవడంతో పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం



రోడ్డుపై నిలిచిన మురుగు నీరు

లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి

గచ్చిబౌలి: ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 25న కొండాపూర్ శ్రీరాంగనర్ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తి(70) అపస్మారక స్థితిలో ఉన్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించింది. పోలీసులు అతడిని కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో తరలించారు. అతడి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడి సంబంధీకులు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎడ్వర్డ్ జెన్నర్ సేవలు ఎనలేనివి

రాయదుర్గం: ప్రపంచంలో దాదాపు నిర్మూలించిన ఏకైక వ్యాధి మశూచి అని రెయిన్ చిల్డ్రన్స్ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ రమేష్ కంచర్ల అన్నారు. ఆదివారం నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని షరటాన్ హోటల్‌లో రెయిన్ బో చిల్డ్రన్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో అడల్ట్ వ్యాక్సినేషన్ ఔట్‌రీచ్ నెట్‌వర్క్(ఏవీఓఎన్) కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మశూచి వ్యాక్సిన్ ద్వారా ప్రపంచంలో లక్షలాది మంది ప్రాణాలను కాపాడేందుకు కారణమైన డాక్టర్ ఎడ్వర్డ్ జెన్నర్ సేవలను వైద్యరంగం ఎప్పటికీ మరువదన్నారు. ఒక సమగ్ర ప్రాజెక్ట్, నిబద్ధత, అంకితభావం ద్వారా రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి దేశంలో వ్యాధి భారాన్ని తగ్గించగలదని తాను భావిస్తున్నట్లు తెలిపారు. వయస్సుతో పాటు రోగనిరోధక శక్తి తగ్గుతుందన్నారు. అందువల్ల పెద్ద వయస్సు వ్యక్తులు ఏటా టీకాలు వేయించుకోవాలని సూచించారు. కొవిడ్–19 మహమ్మారి సమయంలో సామూహిక టీకా కార్యక్రమాల ద్వారా రెయిన్‌బో ఆస్పత్రి తమ సామర్థ్యాన్ని, నిబద్ధతను చాటుకుందన్నారు. అనేక మంది శ్రేయోభిలాషులు, ఫార్మా కంపెనీలు, కార్పొరేట్లు, పెద్ద



కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రమేష్‌కంచర్ల, డాక్టర్ విక్రమ్ వెంకటేశ్వరన్, డాక్టర్ ప్రణతిరెడ్డి

ఎత్తున వయోజన వ్యాక్సినేషన్ ప్రాజెక్టును ప్రారంభించాలని కోరుతున్నామన్నారు. ఫైజర్, సనోఫీ, సీరమ్ ఇనిస్టిట్యూట్‌లతో కలిసి ప్రజలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడం కోసం ఏవీఓఎన్‌ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రెయిన్ బో చిల్డ్రన్స్ ఆస్పత్రి ఇంటెన్సివ్ కేర్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ ఒక అధ్యయనం ప్రకారం భారతీయ వయోజనుల్లో 2/3 వంతు మందికి అడల్ట్ వ్యాక్సినేషన్ గురించి తెలియదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ వెంకటేశ్వరన్, డాక్టర్ విజయ్, రతన్‌జలాన్, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ సంతోష్ తౌర్, పూజా దారువాలే, డాక్టర్ ప్రమోద్‌పూజారి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రైతు బజార్‌లో కూరగాయల ధరలు ఆదివారం కిలోకి ఈ విధంగా ఉన్నాయి. టమాట రూ.27, వంకాయ రూ.40, బెండకాయ రూ.28, పచ్చిమిర్చి రూ.50, బజ్జిమిర్చి



రూ.48, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, క్యాబేజి రూ. 19, బీన్స్ రూ.70, క్యారెట్ రూ.35, గోబిపువ్వు రూ.23, దొండకాయ రూ.35, చిక్కుడుకాయ రూ.23, గోరుచిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.25, క్యాప్సికం రూ.45, ఆలుగడ్డ రూ.40, కీర రూ.19, దోసకాయ రూ.15, సొరకాయ రూ.11, పొట్లకాయ రూ.15, కంద రూ.55, ఉల్లిపారక రూ.55, ఉల్లిగడ్డ రూ.39, మామిడికాయ 15 నుంచి 20, అరటికాయ 8 నుంచి 10, చామగడ్డ 40, ముల్లంగి 4 నుంచి 5, చిలగడ దుంప 45, గుమ్మడికాయ 40 ధరలు ఉన్నాయి.

రేపు 'డయల్ యువర్ డీఎం'

జీడిమెట్ల: ఈ నెల 30న 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా డీఎం నంబర్‌కు 9959226150 ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆర్టీసీ ప్రజలకు మరింత చేరువ అవుతుందని డీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

బెల్ట్‌షాపుపై పోలీసుల దాడి

కుత్బుల్లాపూర్: బెల్ట్‌షాపుపై పేట్‌బషీరాబాద్ పోలీసులు దాడులు చేసి 13.4 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ధూలపల్లి గ్రామంలో భైరి మురళి (54) తన కిరాణం షాపులో కొంతకాలంగా మద్యం అమ్మకాలు చేపడుతున్నాడని అందిన సమాచారం పేట్‌బషీరాబాద్ పోలీసులు ఆదివారం దుకాణంపై దాడులు నిర్వహించగా 13.4 లీటర్ల మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

సర్వీస్ రోడ్డుపై ట్రా'ఫికర్'..!

కుత్బుల్లాపూర్: పేట్‌బషీరాబాద్ అంగడిపేట నుంచి ఎన్సీఎల్ కాలనీ మీదుగా అల్వాల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే సర్వీస్ రోడ్డుపై ట్రా'ఫికర్' నెలకొన్నది. అసలే ఇరుకు రోడ్డు ఆపై రోడ్డు పక్కనే వాహనాలు నిలుపుతుండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం రాత్రి డీ మార్ట్ సమీపంలో



సుమారు అరగంటసేపు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి రోడ్డు పక్కన వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకుని స్థానికంగా ఇద్దరు ట్రాఫిక్ కానిస్టేబుళ్లను నియమించి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.